

గంభీరావుపేట మండలం నర్మాలలో కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎంపీఆర్ చంద్రశేఖర్



గంభీరావుపేట మండలకేంద్రంలో మొదటి సారి ఓటు వేసిన ఆనందోత్సవంలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు



ఇల్లంతకుంట : గాలిపెల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర ఆహార భద్రత కమిటీ సభ్యుడు ఓరుగంటి ఆనంద్, కుటుంబసభ్యులు

# 78.43% పోలింగ్

- వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్
- పలు చోట్ల 5 గంటలు దాటిన కూడా పోలింగ్

వేములవాడ రూరల్, నవంబర్ 30: వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొన సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీ నాయకుల హంగామా కనబడింది. ఓటు వేసేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. రుద్రవరంలో 95 ఏళ్ల వృద్ధురాలు లక్ష్మి తన ఓటు హక్కును వినియోగించుకుంది. మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపారావు తన ఓటు హక్కును రుద్ర వరంలో వినియోగించుకున్నాడు. వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఓటు వేసేందుకు వీల్ చేర్ సౌకర్యంతో పాటు సిబ్బందిని నియమించటంతో ఇబ్బందులు తప్పాయి. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయ కులు ఉత్సహాంగా కనబడటంతో పాట కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రాలకు సెల్‌ఫోన్ అనుమతి లేకపోవడంతో బయటనే సెల్‌ఫోన్‌లు ఉంచి ఓటు వేసేందుకు వెళ్లారు. తిప్పాపూర్, నాంపెల్లి తదితర గ్రామల్లో 5 గంటల వరకు కూడ క్యూలైన్‌లో ఓటర్లు నిల బడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాం తమైన వాతవారణంలో పోలింగ్ జరగటంతో పోలీసులు ఊపిరిపిల్చుకున్నారు. కాగా డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కృష్ణకుమార్, ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో పోలీస్ బంద్ బస్తే నిర్వహించటంతో పాటు పెంట్రోలింగ్ వాహనలు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

రుద్రంగి, నవంబర్ 30: రుద్రంగి మండల కేంద్రంలో డీఎస్పీ నాగేంద్రాచారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత బలగాల మధ్య ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. మండలంలో మొత్తం 8288 ఓట ర్లుండగా 7 బూత్‌లలో 6205 మంది ఓటు హక్కు విని యోగించుకున్నారు. 74.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరె క్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత ఓటు హక్కును వినియోగించుకున్నారు



రుద్రంగిలో ఓటు వేసేందుకు వృద్ధుడిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న ఎస్ఐ

కోనరావుపేట, నవంబర్ 30: మండల వ్యాప్తంగా ఉదయం పోలింగ్ ప్రారంభమైన సమయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటుహక్కును విని యోగించుకునేందుకు క్యూలో బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు అన్ని రకాల వసతులు కల్పించ డంతో పాటు ప్రధానంగా దివ్యాంగులకు వీల్‌సైకిళ్లు ఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్వోలు, వైద్య సిబ్బంది ఓటర్లకు తమ సేవలను అందించారు. కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘాతో పాటు సమస్యాత్మకమైన కేంద్రాల వద్ద పోలీసు బలగాలు బందోబస్తు నిర్వహిం చారు. ఎస్ఐ ఆంజనేయులు ఎక్కడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర పోలీస్ బ లగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనునిత్యం పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేశారు. మండలంలో 16803మంది పురు షులు, 17447మంది మహిళలు మొత్తంగా 34250 మంది ఓటర్లు ఉన్నారు.

## స్వగ్రామంలో ఓటేసిన ప్రముఖులు

కోనరావుపేట, నవంబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో పలువురు ప్రముఖులు తమ స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మల్కాపేటలోని జానకీ దేవి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వేములవాడ నియో జకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహా రావుతో పాటు కుటుంబసభ్యులు సునీల, నివేదిత, నిహా రిక, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, మాజీ న్యాయశాఖ మంత్రి చల్మెడ ఆనందరావు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. రామన్నపేటలో జడ్పీ అధ్యక్షురాలు న్యాల కొండ అరుణ, రాఘవరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, కొలనూర్‌లో డీపీఆర్వో మామిండ్ల దశరథం, మల్కాపేట ఎంపీపీ చంద్రయ్యగౌడ్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన మహిళలు

## మొరాయించిన ఈవీఎంలు

వీర్నపల్లి, నవంబర్30: మండలంలోని కంచర్ల, వన్‌ప ల్లిలో ఉదయం ముప్పై నిమిషాల పాటు ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ అలస్యంగా మొదలైంది. బావుసింగ్‌నాయక్‌తండా పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్, బీజే పీలకు చెందిన ఏజెంట్ వివరాలు సరిగా లేకపోవడంతో ఎన్నికల అధికారులు బయటకు పంపించారు. ఎస్ఐ నవత ఇరు పార్టీల నాయకులను అక్కడి నుంచి పంపించి వేశారు. వన్‌పల్లి పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు వరుస సంఖ్యలో లేకపోవడంతో గ్రామస్తులు అందోళన చేశారు. దీంతో పోలింగ్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న సెక్టార్ అధికారి నరేశ్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది సరిచే యడంతో తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. రంగంపేట, బావుసింగ్‌నాయక్‌తండా, లాల్‌సింగ్‌తండా, గర్జనపల్లి పోలింగ్ కేంద్రాలను ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణి గండస్వామి పరిశీలించారు. పలువురు మహిళలు చిన్నారు లతో క్యూ లైన్‌లో వేచి ఉండడాన్ని గమనించిన ఆయన వారికి ప్రాధన్యమివ్వాలని సిబ్బందికి సూచించారు.





రుద్రారం, వేములవాడలో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు



సిరిసిల్ల రూరల్ : కోరుట్లపేటలో ఓటేసిన నవతేజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ గండ్ర యాదగిరి రావు



కోనరావుపేట: కొలనూర్‌లో ఓటేసిన డీపీఆర్వో మామిండ్ల దశరథం



వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ నాగేంద్రాచారి



రుద్రంగిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



అల్మాస్‌పూర్‌లో ఓటేసిన ఎంపీపీ పిల్లి రేణుక



ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు